
# శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి రచనలు - విభిన్న దృక్పథాలు

(జాతీయ సదస్సు వ్యాసావళి)



సంపాదకులు

**డా॥ తరపట్ల సత్యనారాయణ**

ప్రచురణ

**స్ఫూర్తి కుటుంబం - ఆంధ్రప్రదేశ్**

ISBN : 978-93-341-1675-5

# శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనలు - విభిన్న దృక్పథాలు

## వ్యాసాల వరుస

1. ఆధునిక ఆధ్యాత్మికవేత్త గురు విశ్వస్ఫూర్తి — 19
- ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి

2. గురు విశ్వస్ఫూర్తి - విశ్వ దార్శనిక దీప్తి — 25
- డా॥ పి. విజయకుమార్

3. బహుముఖీన విజ్ఞాన భక్తితత్వ అనుభవ యోగసారం - విశ్వస్ఫూర్తి కావ్యం — 31
- డా॥ తరపట్ల సత్యనారాయణ

4. చిత్తశ్య శుద్ధయే కర్మ — 35
- డా॥ డి. నల్లన్న

5. విశ్వమానవతాస్ఫూర్తి - శ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనా దీప్తి — 38
- డా॥ జి. ఎలీషా బాబు

6. ప్రాకృతిక చైతన్య శక్తి - గురు విశ్వస్ఫూర్తి — 42
- డా॥ ర్యాలి శ్రీనివాసు

7. 'ది డైలాగ్'లో శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గారు విశ్లేషించిన స్త్రీ — 46
- డా॥ పులపర్తి శ్రీనివాసరావు

8. జీవితానికి దర్పణం విశ్వస్ఫూర్తి "జీవితం" — 58
- డా॥ శివకుమార్ నందనవనం

9. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి 'మనిషి - మతము' ఒక విశ్లేషణ — 62
- డా॥ కిలారి గౌరినాయుడు

10. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దృప్పథం - విధానం ప్రధానం — 67
- డా॥ ధనాలకోట రామారావు

11. శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి రచనలు - ఆధ్యాత్మికత స్పర్శ — 70
- డా॥ దార్లపూడి శివరామకృష్ణ

12. విశ్వస్ఫూర్తి గారి సంక్షిప్తాలు - ఒక విహంగ వీక్షణం — 73
- డా॥ నగరి ఛాముండేశ్వరరావు

13. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి 'స్ఫూర్తి సంక్షిప్తాలు' - జీవన విలువల నిక్షిప్తాలు — 78
- డా॥ పట్టపు శివకుమార్

14. శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి బోధనలు- మానవ విలువలు ఒక పరిశీలన — 85
- డా॥ తాడిమళ్ళ ఆశీర్వాదం

15. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి "ది అనాలసిస్" కావ్యము - ఒక పరిశీలన — 89
- డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ




ISBN : 978-93-341-1675-5

16. శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి రచనలలో "దేశభక్తి పౌరబాధ్యత" — 96
- డా॥ వలురౌతు షణ్ముఖరావు

17. అష్టాంగ యోగం - విశ్వ స్ఫూర్తి దర్శనం — 101
- డా॥ ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి)

18. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి రచనలు మానవజీవ పరిణామ దృక్పథం — 105
- డా॥ అద్దంకి ప్రజాపతి

19. గురు విశ్వ 'స్ఫూర్తి' - మానవజీవన వైచిత్రి — 110
- డా॥ భమిడిపాటి గౌరీ శంకర్

20. శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి సంక్షిప్తాలలో సామాజిక ప్రయోజన దృక్పథం — 116
- డా. ఎస్. ఇందిర

21. శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి రచనలు - సమాజిక సందేశం — 121
- డా॥ రాధా కుసుమ

22. మనసు - ఒక పరిశీలన — 124
- డా॥ దేవులపల్లి పద్మజ

23. మానవతాప్రబోధం - శ్రీ గురు విశ్వస్ఫూర్తి సందేశం — 129
- జి.ఎన్.ఎల్.జి. కాత్యాయని

24. విజ్ఞాన నిక్షిప్తాలు - విశ్వస్ఫూర్తి సంక్షిప్తాలు — 132
- డా॥ జూపూడి మార్జియానా

25. స్ఫూర్తి సంక్షిప్తాలు - వ్యక్తిత్వ వికాస నిక్షిప్తాలు — 135
- డా॥ కొణిదల శోభ

26. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి రచనలు - మనో విశ్లేషణ — 139
- డా॥ పసుపులేటి నాగమల్లిక

27. మనోప్రస్థానం - మనస్సు - తత్త్వవివేచన — 143
- డా॥ బి. భవాని

28. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గారి "విద్యాభ్యాసం - విజ్ఞాన ప్రదానం" — 146
- డా॥ బేతా శారదా దేవి

29. స్ఫూర్తి సంక్షిప్తాలు - జీవిత సత్యాలు — 152
- డా॥ బి.లక్ష్మిప్రియ

30. విశ్వస్ఫూర్తి విశిష్ట రచనలు - చైతన్యస్ఫూర్తి — 158
- డా॥ ఓ.అన్నమ్మ

31. జాతీయ విద్యా విధానం - శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి మార్గదర్శనం — 163
- డా॥ చెరువు శ్రీ రాజరాజేశ్వరి

ISBN : 978-93-341-1675-5

సన్మార్గంలో పెట్టడానికి క్రమశిక్షణ అవసరమని పేర్కొన్నారు. అందువల్ల శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు పేర్కొన్న విధంగా మానవ జీవితానికి క్రమశిక్షణ అనేది అత్యంత ఆవశ్యకం అని తెలుస్తున్నది.

**ముగింపు:**

శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి ప్రబోధాలలో నిత్య జీవితంలో మానవులకు ఎదురయ్యే కుటుంబ పరమైన సమస్యలనే కాకుండా ఇంకా అనేక మానవ సంబంధమైన సమస్యలకు కూడా తగిన సూచనలు, సలహాలు, తగిన రీతిలో పరిష్కారాలు కూడా అనుగ్రహించారు. అందుకు నిదర్శనంగా 'స్పందన' అనే పేరుతో ఈ 'స్ఫూర్తి సంక్షిప్తాలు' గ్రంథానికి అభిప్రాయం రాసిన ఆచార్య కె. సర్వోత్తమరావు గారి మాటలు పేర్కొనదగినవిగా కనిపిస్తున్నాయి. **"ఈ పుస్తకం సగటు మనిషికి సంబంధించింది. అసలయిన ఆధ్యాత్మిక గురువులు సీదా సాదా వ్యక్తులకే తమ అనుభవాల అమృతాన్ని పంచిపెడతారు. ఇందులోని వాక్యాల్ని దదీస్తే కొన్ని మనసుకు కొన్ని వెలుగునీడల్లాగా వెంటాడుతాయి. ఆలోచిస్తే నాకు మాత్రం కొన్ని సత్యాలు అరుంధతీ దర్శనాలు, కొన్ని అగాధజలరత్నాలు, కొన్ని పూలగుత్తులు, కొన్ని గూడుదీపాలు. అందువల్లనే వాక్యాలలో విసురులున్నాయి. బిరుసులున్నాయి. కసరులున్నాయి. కొసరులు కూడా ఉన్నాయి."** (స్ఫూర్తి సంక్షిప్తాలు, 2005. పే. VII) అని సర్వోత్తమరావు గారు ప్రశంసించినారు.

అంతేకాకుండా మానవ జీవితంలోని ప్రతి విషయాన్ని మృదువుగా స్పృశిస్తూ, మంచి చెడులను విశ్లేషిస్తూ వారిలో ఆధ్యాత్మిక భావాలను పుట్టించి పెంచడానికి లేదా నిద్రాణంగా ఉన్న భావాలను ప్రభావితం చేయడానికి ఈ కవితా సంకలనంలోని ఖండికలన్నీ ప్రయత్నిస్తున్నాయనడంలో సందేహం లేదు.

ఆధార గ్రంథాలు:
1. శ్రీ గురు విశ్వస్ఫూర్తి, స్ఫూర్తి సంక్షిప్తాలు, గాయత్రి పబ్లిషర్స్, హైదరాబాద్.
2. శ్రీ గురు విశ్వస్ఫూర్తి, జీవిత స్ఫూర్తి, గాయత్రి పబ్లిషర్స్, హైదరాబాద్.
3. శ్రీ గురు విశ్వస్ఫూర్తి, మనిషి – మతము, గాయత్రి పబ్లిషర్స్, హైదరాబాద్.
4. నారాయణరావు, వెల్చేరు. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం, తానా పబ్లికేషన్స్.
5. నారాయణరెడ్డి, సింగిరెడ్డి. ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.




ISBN : 978-93-341-1675-5

14

# శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి బోధనలు- మానవ విలువలు ఒక పరిశీలన

డా॥ తాడిమళ్ళ ఆశీర్వాదం
తెలుగు అధ్యాపకులు
పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ),
కాకినాడ
చరవాణి సంఖ్య: 83096 54029

జన్మ శ్వాసతో ప్రారంభమవుతుంది. జీవితం ఆకలి, దాహం తీర్చుకోవడంతో బ్రతుకు, వుంటుంది. బ్రతుకు నిర్వహణకు మనసు ప్రేరణ కారణంకావాలి. దాని విస్తరణే, జీవిత అనుభవం. కోరిక, ఆశ, వాటిస్థాయి, దానిలోనివే! అవకాశాలు, అందుకు ప్రోత్సాహం. శరీర మృతితో, మనసుకు, సమాప్తత. స్మృతి, జీవిత కాలంలోనిదే! కనుక, జన్మ ప్రారంభానికే కారణమైన, కావాలనే కోరిక, జీవితానికి, అనివార్యం.. కనుక, కోరిక రాహిత్యత, ప్రకృతి విరుద్ధం. జీవన పోరాటంలో, చంపి, తిని, బ్రతకడం', జీవికి అనివార్య ధర్మం. కనుక, హింస, దానిలోనిదే! నిత్య జీవితంలో 'అవసరం', మొదటిది. ప్రకృతి సహజతను, దాని ఉపయోగ, వినియోగ పరిమితిని, గుర్తించి, వర్తించాలి. ఆమేరకు, అవసర నిగ్రహ సంస్కరణకు, యత్నించాలి. బ్రతకవలసిన అవసరం, జీవికి, దాని పుట్టుక లోనిదే! అందుకు అవసరమైన దానిని 'కావాలి' అనుకోవడం, బ్రతుకు ప్రాథమికం. దానినే కోరికగా, భావిస్తాం. అందుకు కావలసిన వాటి సేకరణ సాధ్యత, ప్రయత్నాన్నే, బ్రతుకు పోరాటంగా, అనుకోవాలి. పోరాట, జయాపజయాలే, జీవి బ్రతుకు ఉనికి తీరుకు, కారణమవుతాయి. శరీర అవసరం, మనసు కోరిక ఇందుకు, ప్రోత్సాహకం. అవసరానికి మించినది ఏదైనా, కొంతమేర, సుఖాన్ని, సంతోషాన్ని కలిగించినా, అది క్రమంగా, భారమై, భరించలేనిదై, బాధకు కారణమవుతుంది. మానవ జీవితంలో సుఖ–దుఃఖాలు ఇలాంటివే. కావలసిన దానిని, కాదనుకోవడం, అవసరం లేని దానిని, ఆశించడం. మనసు తన అధీనం మనిషి ఉంచుకో లేక పోవడంతో జీవితం చిన్నాభిన్నమవుతుంది.

ప్రకృతి సహజత్వంలోనే మానవ జీవిత ఉపయోగం వుంది. దానిని సవ్యరీతిలో, నవ్యపద్ధతిలో, సంస్కారంగా వినియోగించడం వలన ప్రయోజనం ఉంటుంది. సైన్స్ ప్రయోగ విజ్ఞానం, మనిషిని తన ధర్మాన్ని మర్చిపోయే రీతిగా చేస్తుంది. టెక్నాలజీ, మనిషిని యంత్ర బానిసగ మారుస్తోంది. మనసు ప్రశాంతతను, ప్రసాదించవలసిన, మతం, వేదాంతం, జనశ్రేయస్సుకు బాధ్యత కావలసిన రాజనీతి, రాజకీయం ధర్మాన్ని మార్చి, వ్యతిరేక దిశలో, వ్యవహరిస్తూ, వ్యక్తి, సామాజిక, అవినీతి, అక్రమాలకు కారణమవుతున్నాయి.

ISBN: 978-93-341-1675-5

సామాజిక శ్రేయస్సుకే, వ్యక్తి ప్రత్యేకత, జ్ఞాన శ్రేష్ఠత, వినియోగం కావాలి. కాని, జరుగుతున్నది, అవినీతి, అపసవ్యత, స్వార్థ ప్రయోజనం మాత్రమే. మానవజాతికి, జరుగుతున్న, మోసానికి, సాక్షి, మానవ చరిత్రే! గోడ నిర్మాణం, ఇటుకలతోనే! అయినా, ఇటుక, గోడకాదు. అలాగే, మనిషితోనే, సమాజ సమీకరణ. అయినా, మనిషే, సమాజం కాదు. గోడ మన్నికకు, ఇటుక నాణ్యతే! మనిషి సంస్కారమే, సమాజ శ్రేష్ఠత, కనుక, మూఢత్వం, మూర్ఖత్వం లేని, మనిషి మనసు, నాగరిక, సంస్కార శ్రేయస్సుకు, ఉపకారం కావాలి. అందుచేత, సామాజిక మనిషిని, తయారు చేసే మతం, రాజకీయ, ఆర్థిక, న్యాయంతోపాటు, విద్య, సంస్కృతి, సంస్కారం కూడ, సవ్యరీతిలో సంస్కర మార్గాన్ని అనుసరించవలసి వుంటుంది. మనిషికి బహు విధములైన తెలివితేటలు ఉంటాయి. వాటన్నింటినీ గ్రహించి, సద్వినియోగానికి, కృషి జరగాలి. విషయజ్ఞాన వృద్ధే, తెలివికాదు. దాని సద్వినియోగం చేసే విచక్షణ, తెలివితేటలు, మేధతనం అన్ని ఆధ్యాత్మిక దృష్టితో జరగాలి. మతమైనా, వేదాంతమైనా, వ్యక్తి - సమాజం, అలాగే, సైన్స్ - టెక్నాలజీ, ఏదైనా, భౌతిక జీవిత ప్రాధాన్యతా అవగాహనకు ప్రయత్నించాలి. ఆవిధంగా, జీవిత సంబంధ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, సాంస్కృతిక, మత వేదాంత, వివిధ రంగాల సమగ్రతా సమన్వయతతో వ్యక్తి సమాజ, ఉన్నతికి కృషి చేయాలి.

మనిషిలో మంచి-చెడును, ముందుండి నడిపించే, పంచేంద్రియాలు. మనసుకు 'మంచి-చెడు' దాని వినియోగ విధానంతోనే, సత్సంబంధం, మంచి-చెడు, ఫలిత నిర్ణయం వుంటుంది. మనిషి జీవితానికి మంచి-చెడు రెండు సారధిగ వుంటాయి. వెలుగు- చీకటి, సుఖ-దుఃఖం, మంచి-చెడు, యిలా, ద్వంద్వ రీతిగ, మనిషి జీవితం వుంటుంది. కనుక, అనివార్య ద్వంద్వాన్ని, మనిషి, అనుభవించిక తప్పదు. నిత్య జీవితంలో, మంచి-చెడు, పాపం- పుణ్యం, అలాటివే... విరుద్ధ ద్వంద్వంలో, అనుకూలతనే, కావాలనుకోవడం, మనిషికి, అలవాటు, అయినా, అలా జరిగేది కాదని, మనిషికి, అనుభవమే.

మంచి-చెడు, ఏదైనా, అనుభవించడం, అనివార్యమైనప్పుడు, ద్వంద్వంలోని, చెడును, సాధ్యమైనంతవరకు, తక్కువ స్థాయికి, మార్చుకోవడమే, మనిషి చేయగలిగినదిబీ ఆమేర మంచిని పెంచడం ద్వారా, చెడు ప్రాధాన్యత అనుభవరీతి, తక్కువ స్థాయికి, మారిపోతుంది. ఇది, సహజ పరిణామ, వాస్తవమే సుమా! 'మంచి' ఆధిక్యతతో ప్రాధాన్యతను కోల్పోయిన, 'చెడు'తో మనిషికి కలిగే, అపకారం, తక్కువ స్థాయిలోనే వుంటుంది. మనసుకు, మంచిని పెంచడం ద్వారా, జీవితానికి చెడును తగ్గించే ప్రయత్నం చేయాలి. అందుకు, మొదటిగా, పంచేంద్రియాల ఆధీనంలోని, పంచభూత ప్రభావిత మనసును, మనిషి తన స్వాధీనంలోకి తెచ్చుకోవాలి. అందుకు




ISBN: 978-93-341-1675-5

ప్రస్థాన ధ్యాన సాధన, ప్రయోగంతో, ప్రయోజనం వుంటుంది. మనసు బాహ్యతకంటే, దాని అంతర్ముఖ దృష్టి మనిషికి మేలు చేస్తుంది. మంచి చెడును, గ్రహించి, చెడును తొలగించుకునే ప్రయత్నం మనిషి మంచితనానికి, ఉపకారి కాగలదు. తన శరీరం, తనకు తెలిసినట్లే, తన మనసు 'చీకటి' కూడ, మనిషికి తెలిస్తే, దాని తొలగింపులో, మనిషిలో, మంచితనానికి, స్థానం వుంటుంది. వ్యక్తి కుటుంబం, సమాజ క్రమంలో, మంచితనానికి, అవకాశం వుంటుంది. ఆ విధంగా, మనిషి మంచితనం వ్యాప్తి, సర్వ శ్రేయస్సే కనుక, మనిషి, తనకు తాను తెలియడం, జీవిత జ్ఞానం. అందుచేత, ప్రతిమనిషి, తన వ్యక్తిగ వ్యక్తిత్వ స్థానాన్ని, తానే గుర్తించాలి.

మానవ జీవిత విధానానికి, అపకారి కానంత వరకు, ప్రకృతిలో, ఏదైనా, వినియోగ ఉపయోగమే. మనిషి బ్రెయిన్ నిర్మాణ, నిర్వహణ ప్రత్యేకతతో, విషయజ్ఞాన, విస్తరణతో, ఆధునికం అవధులు దాటి, ప్రకృతి సహజతకే, అపకారిగ మారుతోంది. పర్యావరణ ప్రమాదిగ, వినాశహేతువుగ, వృద్ధి చెందుతోంది. సృష్టి నిర్మాణ తత్వం నిర్మూలన దిశగా ప్రగతి సాగుతుంది. ప్రకృతి ఉపయోగాన్ని, వినియోగ రీతిలో బ్రతకడమే, మనిషితో సహా, జీవులన్నిటికి జీవిత ప్రాథమికం. వినియోగ ప్రత్యేకత, మనిషిది. ప్రకృతిని, జీవన అవసరానికే కాక, జీవిత నిర్మాణాత్మకతకు కూడ, వినియోగ ప్రయోగం చేయడం, మనిషి బ్రెయిన్, శక్తి ప్రత్యేకత. పంచభూత ప్రకృతి, బాహ్యత వినియోగంతోపాటు, భూగోళ అంతర్గతాన్ని కూడ వెలికి తీసే, వెతుకులాట, మనిషి సాగిస్తున్నదే. ఆ క్రమంలో, సైన్స్ టెక్నాలజీ జ్ఞానం, మనిషి అదుపుతప్పి, వికృత రీతిలో, ప్రకృతి నాశనానికి వినియోగమవుతోంది. ప్రకృతిలోని జీవికి జాతి తత్వం, జీవికి హద్దు. దానిని కోల్పోయినప్పుడు, ఆ జీవికి, ఆ జాతిపేరు వర్తించదు. మనిషికి, మానవత్వం, జాతి లక్షణం అది కోల్పోకుండా ఉండాలి.

జీవన పోరాటం, జీవిత పోటీ ఆరాటంలో, ఏదో రూపంలో, ఈ అవసరం, మనిషికి తప్పనిసరి. స్థాయిని అనుసరించి, ఫలితస్వరూప స్వభావాలుంటాయి. సందర్భానుసార సమస్యలు, సంఘటనలు, సంకట పరిస్థితులు, ఎదురవుతూనే వుంటాయి, పరిష్కారాలూ, లభిస్తూనే వుంటాయి. ఏమైనా, గెలుపు ఓటమిలు, అలాగే, ఎంతకూ పరిష్కారం లభించని, సంఘటనా సందర్భాలూ, వుంటాయి. సమానతలేని, సమాజంలో, సమర్థత, హెచ్చుతగ్గులతో, యివి, మామూలే. అయినా, క్రియా యోధుడు మనిషి! ఓటమిని మఱచి పటిమను, ప్రతిభను ప్రయోగించి, ప్రదర్శించాలి. ఆత్మ విశ్వాసం, నడిపించే శక్తిగా, పనిచేయాలి.

అవకాశాలను మించి, అతిగా ఆశిస్తే, అది, సమస్యగా మారుతుంది. అవకాశాలకు, అనుకూలతలకు, ప్రయత్నించాలేగాని, ఉన్న వాటిని మఱచి, మించిన, అంచనాల, ఆలోచనలు, మనిషికి, అనుకోని, ఇబ్బందులను కలిగిస్తాయి. అవకాశాల

 ISBN : 978-93-341-1675-5

అన్వేషణ, మనిషి జీవిత విజయానికి, తప్పనిసరి. అదే, సామాజిక ప్రగతిగా, పరిణామం చెందుతుంది.

జీవన వృద్ధికి, జీవిత ఉన్నతికి, అంతరాయం కారాదు. భౌతికానికి కృషి, ఆధ్యాత్మికానికి, నిత్య సాధన, తప్పనిసరి. ఉపయోగం, వినియోగంబీ కృషి-సాధనలే జంటగా, సాగిపోతూ వుండాలి. 'ఎందుకు..", అనే ప్రశ్న, ప్రగతిని ప్రోత్సహించాలి గాని, నిష్క్రియా వైరాగ్యానికి, హేతువుకారాదు. సృష్టి చలన నిత్యత, పరివర్తన, పరిణామం- పదార్థ ప్రకృతి ధర్మం. కనుక, దానిలోని మనిషి, దానినే, అనుసరించడం, అనివార్యం ఆవశ్యకం.

ఆధార గ్రంథాలు :

1. ది వ్యాస్ – గురు విశ్వాస్ఫూర్తి సైన్స్ యూనివర్స్ హైదరాబాదు.
2. దిలైఫ్ – శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వ స్ఫూర్తి విశ్వస్ఫూర్తి ధ్యాన జ్ఞాన్ మార్గ్ –విజయవాడ.
3. ది రిలేషన్స్ శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వస్ఫూర్తి. స్ఫూర్తి పబ్లికేషన్స్ విజయవాడ.
4. మనో ప్రస్థానం – శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి. సైన్స్ యూనివర్స్ హైదరాబాదు.
5. ప్రజారాజ్యం. –శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి. సైన్స్ యూనివర్స్ హైదరాబాదు
6. సంక్షిప్తాలు. –శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వస్ఫూర్తి. శ్రీ గాయత్రి పబ్లికేషన్స్, విజయవాడ.



 ISBN : 978-93-341-1675-5

15

## శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి "ది అనాలసిస్" కావ్యము - ఒక పరిశీలన

డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ
ప్రొఫెసర్,
కె.ఎల్.ఇ.ఎఫ్. (కె.ఎల్. యూనివర్సిటి).
వడ్డేశ్వరం. గుంటూరుజిల్లా.
Ph: 9491109984

ఉపోద్ఘాతం :

సమస్త ప్రపంచానికి గురువు యొక్క ప్రాముఖ్యతను. వైభవాన్ని. అవసరాన్ని. ఆవశ్యకతను చాటిచెప్పిన మన దేశము భారతదేశం. ప్రాచీనము నుండి ఎందరో మహానుభావులు. యోగులు. తపశ్శక్తి సంపన్నులు తమ మనోనేత్రంతో విశ్వ రహస్యాలను దర్శించి. తమ యోగశక్తితో వాటిని ఛేదించి ఈ లోకానికి జ్ఞాన భాండాన్ని అందించారు. భగవంతుడు ఈ లోకానికి మానవ రూపంలో వచ్చినప్పుడు. ఆయన కూడా గురుముఖతః జ్ఞాన సముపార్జన చేశారు. రాముడు. కృష్ణుడికి కూడా విశ్వామిత్ర. వశిష్ఠులు. సాందీపులు గురువులుగా జ్ఞానాన్ని పంచిపెట్టిన విశ్వగురువు భారతదేశం.

గురువులందరూ రెండు రకాలుగా ఈ జగతికి ఉపదేశం చేశారు. ఒకటి మంత్రోపదేశం ద్వారా అయితే రెండవది సామాన్య జీవన ప్రవర్తనా విధానాలు. నియమావళికి సంబంధించిన ఉపదేశ బోధనల ద్వారా. ఆ క్రమంలోనే సుమారు 8 దశాబ్దాల క్రితం ఈ భూమిపై జన్మించి. తన నిత్య నిరంతర సాధనా శక్తితో ప్రత్యక్షంగాను. మీడియం విధానంలో పరోక్షంగాను – తనను త్రికరణ శుద్ధిగా విశ్వసించిన భక్తకోటికి. ఆర్తులకు. ఆపన్నులకు అభయాన్ని ప్రసాదించారు. మన మనసును మనం నిత్యం సంస్కరించుకుంటూ. ఆసన. ప్రాణాయామ. ధ్యానాలతో క్రమబద్ధమైన సాధన ద్వారా దానిని ఉత్తమ. ఉన్నత దిశ వైపు అంటే పరాశక్తి లేక విశ్వ శక్తి వైపు ఎలా ప్రస్థానింపజేయాలో. మానవుడు మహనీయుడిగా. మనిషి మనీషిగా ఎదగడానికి మనసును ఎలా నియంత్రించుకోవాలో. నిభాయించుకోవాలో సుమారు. తన 50 గ్రంథాల ద్వారా మనకందించిన పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గారు... ఈ అశేష గ్రంథ రాశిలో 'ది అనాలసిస్' అను కావ్యరాజం కూడా ఒకటి. ఏకాదశ భాగాలుగా. 175 పుటలలో విశ్వశక్తి గురించి. మనసు మర్మం. మనో నియంత్రణ గురించి. మానవత మహాత్మ్యం గురించి. ఆసన. ప్రాణాయామ. ధ్యానాల గురించి. ప్రేమ-కామముల మధ్య వ్యత్యాసాలు. మనుషుల ప్రేమలు. పెళ్ళిళ్ళు. సంసారాలు.. ఇలా అనేక అంశాలు ఈ గ్రంథంలో అనాల్సిస్ చేయబడ్డాయి. స్థాలీ పులాక న్యాయంగా ఈ గ్రంథంలోని కొన్ని విషయాలను పరిశీలించడమే ఈ పత్ర ప్రధాన ఉద్దేశ్యము.